## బొమ్మరిళ్ల కొండ

ఒకదాని మీద ఒకటి పేర్చిన లక్కపిడతల్లా అందంగా, చిత్రంగా కనిపిస్తున్న ఈ ఇళ్లు లారూంగ్ గార్ బౌద్ధక్షేత్రానికి సంబంధించినవి. చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌లోని లోయలో ఉండే ఇది టిబెట్ బయట ఉన్న అతి పెద్ద బౌద్ధక్షేత్రం. అక్కడి గ్రీన్ రోలింగ్ హిల్స్‌గా పిలిచే ఓ కొండ ప్రాంతంలో ఈ ఎర్రటి ఇళ్లు చెక్కతో కట్టి ఉంటాయి. దాదాపు 40 వేల మంది బౌద్ధ సన్యాసులు నివసించేందుకు సరిపడేలా ఒకదాని మీద ఒకటి నిర్మించిన ఇవి అక్కడి ప్రత్యేక ఆకర్షణ. సాధారణంగా అన్ని కొండలూ ఆకుపచ్చగా కనిపిస్తే ఈ కొండ మందార పువ్వులా ఎర్రగా దర్శనమిస్తుందన్నమాట!

